# C-మిత్ర – వర్చువల్ పోలీస్ హెల్ప్‌డెస్క్

# హైదరాబాద్ సిటీ పోలీస్

## తరచుగా అడిగే ప్రశ్నలు

### విషయ సూచిక


1 C-మిత్ర అంటే ఏమిటి? ........ 2

2 C-మిత్ర సేవను ఎవరు ఉపయోగించవచ్చు? ........ 2

3 C-మిత్ర ఏ సేవలు అందిస్తుంది? ........ 2

4 C-మిత్ర ఎలా పనిచేస్తుంది? ........ 2

5 జీరో ఎఫ్ఐఆర్ (0-FIR) అంటే ఏమిటి? ........ 3

6 నేను పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలా? ........ 4

7 C-మిత్ర ఏ సమాచారాన్ని పరిశీలిస్తుంది? ........ 4

8 మరింత సమాచారం ఎందుకు అడగవచ్చు? ........ 4

9 C-మిత్ర చేయని పనులు ........ 4

10 సేవల సమయం ........ 4

11 C-మిత్ర సేవ పొందడానికి NCRP ఫిర్యాదు అంగీకార ఐడి ఎందుకు తప్పనిసరి? ........ 5

12 నాకు వచ్చే కాల్ నిజంగా C-మిత్ర అధికారివేనని ఎలా నిర్ధారించాలి? ........ 5

## 1 C-మిత్ర అంటే ఏమిటి?

C-మిత్ర అనేది హైదరాబాద్ సిటీ పోలీస్ ప్రారంభించిన వర్చువల్ పోలీస్ హెల్ప్‌డెస్క్. ఇది సైబర్ నేరాల బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఎఫ్ఐఆర్ లేదా పెట్టి కేసు (PMS) నమోదు చేయడానికి సహాయపడుతుంది.

మీరు C-మిత్ర సేవను ఎంచుకుంటే:

- ఎఫ్ఐఆర్ / PMS నమోదు కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు.
- మా అధికారులు దూరం నుంచే మీ ఫిర్యాదు తయారీ మరియు నమోదు చేయడంలో సహాయపడతారు.
- జీరో ఎఫ్ఐఆర్ గా (సంఖ్య లేని ఎఫ్ఐఆర్) నమోదు చేసి, హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలోని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపిస్తారు. ఆ స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ ను సాధారణ FIR గా నమోదు చేసి రెగ్యులర్ ఎఫ్ఐఆర్ నంబర్ కేటాయిస్తారు.

తరువాత అవసరమైతే మాత్రమే దర్యాప్తు కోసం పోలీస్ స్టేషన్‌కు రావాల్సి ఉంటుంది, ఫిర్యాదు నమోదు కోసం కాదు.

## 2 C-మిత్ర సేవను ఎవరు ఉపయోగించవచ్చు?

మీరు ఈ క్రింది అర్హతలు ఉంటే C-మిత్ర సేవను ఉపయోగించవచ్చు:

- మీరు సైబర్ నేరానికి బాధితులైతే
- సైబర్ నేరం హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలో మీరు నివసిస్తున్న సమయంలో జరిగి ఉంటే
- మీ వద్ద చెల్లుబాటు అయ్యే NCRP అంగీకార ఐడి ఉంటే
- మీరు ఫోన్ ద్వారా అందుబాటులో ఉండి C-మిత్ర సేవను ఉపయోగించడానికి అంగీకరిస్తే

మీ వద్ద NCRP అంగీకార ఐడి లేకపోతే:

- 1930 కు కాల్ చేయండి, లేదా
- https://cybercrime.gov.in లో ఫిర్యాదు నమోదు చేయండి

## 3 C-మిత్ర ఏ సేవలు అందిస్తుంది?

ప్రస్తుతం C-మిత్ర ఈ క్రింది సేవలు అందిస్తుంది:

- ఈ-ఎఫ్ఐఆర్ ఫిర్యాదు ముసాయిదా తయారీకి సహాయం
- జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపడం (₹25,000 కంటే ఎక్కువ ఆర్థిక సైబర్ నేరాలు, మహిళలు, పిల్లలు మరియు ఇతర బలహీన వర్గాలపై జరిగిన తీవ్రమైన నాన్-ఫైనాన్షియల్ సైబర్ నేరాలు మొదలైనవి – చట్ట ప్రకారం)
- పెట్టి కేసు (PMS) నమోదు (నష్టం ₹25,000 కంటే తక్కువగా ఉన్నప్పుడు లేదా కేవలం ప్రయత్నించిన సైబర్ నేరాల సందర్భంలో)

మీ ఫిర్యాదు స్పష్టంగా మరియు పూర్తి గా ఉండేలా C-మిత్ర చూసుకుంటుంది.

## 4 C-మిత్ర ఎలా పనిచేస్తుంది?

దశల వారీ ప్రక్రియ

1. మీరు 1930 / cybercrime.gov.in / పోలీస్ స్టేషన్ ద్వారా సైబర్ నేరాన్ని నివేదిస్తారు

2. మీకు SMS ద్వారా NCRP అంగీకార ఐడి వస్తుంది

3. సి-మిత్రా అధికారి మీ ఫిర్యాదు వివరాలను సమీక్షించి, ఈ సేవను పొందడానికి మీ ఆసక్తిని ధృవీకరించడానికి మిమ్మల్ని సంప్రదిస్తారు. మీరు ఈ సేవను పొందడానికి ఆసక్తి కలిగి ఉంటే, మీ మొదటి ఫిర్యాదు తగినంతగా ఉందో లేదో ధృవీకరించబడుతుంది.

4. సమాచారం సరిపోతే ఫిర్యాదు ముసాయిదా తయారు చేసి మీకు పంపిస్తారు

5. అవసరమైన సమాచారం లేకపోతే అదనపు సమాచార అభ్యర్థన పంపిస్తారు

6. మీరు ముసాయిదాను డౌన్‌లోడ్ చేసి, పరిశీలించి, సంతకం చేసి (లేదా ఎడమ చేతి బొటనవేలి ముద్రతో) కింది చిరునామాకు కొరియర్ ద్వారా పంపండి

చిరునామా:

సైబర్-మిత్ర హెల్ప్‌డెస్క్,

స్టేషన్ హౌస్ ఆఫీసర్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్,

PO BOX #501, C/O హైదరాబాద్ GPO,

పిన్ కోడ్: 500001

లేదా ప్రత్యక్షంగా:

సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్,

కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం,

అలిమినేటి మాధవ రెడ్డి ఫ్లైఓవర్,

బషీర్‌బాగ్, హైదరాబాద్ – 500029

Map Links is https://maps.app.goo.gl/7ecGc6X8tCwV8pcw7

ఎన్‌వలప్‌పై మీ 14 అంకెల NCRP అంగీకార ఐడిని స్పష్టంగా రాయాలి.. **"Example: NCRP ACK ID= XXXX XXXX XXXX XX".**

7. సంతకం చేసిన ఫిర్యాదు అందిన తర్వాత 1 పని దినంలో జీరో ఎఫ్ఐఆర్ / PMS నమోదు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపిస్తారు

8. సంబంధిత పోలీస్ స్టేషన్ 1 పని దినంలో రెగ్యులర్ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తుంది

9. ముఖ్య దశలలో SMS అప్డేట్లు అందుతాయి

## 5 జీరో ఎఫ్ఐఆర్ (0-FIR) అంటే ఏమిటి?

జీరో ఎఫ్ఐఆర్ అనేది అధికార పరిధి స్పష్టత కోసం ఎదురు చూడకుండా నమోదు చేసే ఎఫ్ఐఆర్.

C-మిత్రలో:

- ఎఫ్ఐఆర్ కేంద్రంగా నమోదు అవుతుంది
- తరువాత సరైన పోలీస్ స్టేషన్‌కు పంపబడుతుంది
- దర్యాప్తు ఆ స్టేషన్ ద్వారా జరుగుతుంది

## 6 నేను పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలా?

**ఫిర్యాదు నమోదు కోసం:** అవసరం లేదు

**ఫిర్యాదు తరువాత:** దర్యాప్తు అవసరమైతే మాత్రమే పోలీస్ స్టేషన్‌కు రావచ్చు

## 7 C-మిత్ర ఏ సమాచారాన్ని పరిశీలిస్తుంది?

**మీ ఫిర్యాదులో తగినంత వివరాలు ఉన్నాయా అని మా అధికారులు ఈ విషయాలను పరిశీలిస్తారు:**

• మీ సంప్రదింపు వివరాలు

• ఏమి జరిగింది మరియు ఎప్పుడు జరిగింది

• సైబర్ నేరం ఎలా జరిగింది

• నేరానికి పాల్పడిన వ్యక్తి ఉపయోగించిన ఫోన్ నంబర్, ఖాతా, లింక్ లేదా ఐడి (ఉంటే)

• డబ్బు నష్టం జరిగి ఉంటే చెల్లింపు వివరాలు

• స్క్రీన్‌షాట్లు లేదా పత్రాలు (లభ్యమైతే)

• వాస్తవ అధికార పరిధిని నిర్ధారించడానికి మీ పూర్తి చిరునామా

**ఇది ఆలస్యాలు మరియు పునరావృత ప్రశ్నలను నివారించడానికి సహాయపడుతుంది.**

## 8 నన్ను మరింత సమాచారం కోసం ఎందుకు అడగవచ్చు?

**మీకు అదనపు సమాచారం కోసం అభ్యర్థన రావడానికి కారణాలు ఇవి కావచ్చు:**

• కొన్ని వివరాలు అందించబడకపోతే

• లావాదేవీ (ట్రాన్సాక్షన్) వివరాలు స్పష్టంగా లేకపోతే

• నేరానికి పాల్పడిన వ్యక్తి వివరాలు పేర్కొనకపోతే లేదా అవి స్పష్టంగా లేకపోతే

**ఇది మీ ఫిర్యాదు తిరస్కరించబడిందని లేదా మూసివేయబడిందని అర్థం కాదు.**

**మీ ఫిర్యాదును సరిగా, ఖచ్చితంగా ప్రాసెస్ చేయడానికి మాత్రమే ఇది సహాయపడుతుంది.**

## 9 C-మిత్ర ఏమి చేయదు?

**C-మిత్ర చేయని పనులు:**

• కేసుల దర్యాప్తు చేయదు

• ఎఫ్ఐఆర్ తర్వాత దర్యాప్తు పురోగతిని ట్రాక్ చేయదు

• డబ్బు రీఫండ్ లేదా రికవరీపై హామీ ఇవ్వదు

• చట్టపరమైన సలహా అందించదు

**దర్యాప్తు సంబంధిత సమాచారానికి దయచేసి మీ అధికార పరిధి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి**

## 10 సేవల సమయం

**అన్ని రోజులు:** ఉదయం 08:00 గంటల నుండి రాత్రి 08:00 గంటల వరకు

• **C-మిత్ర హెల్ప్‌లైన్:** 040-4189-3111

*(ముఖ్య గమనిక: C-మిత్ర సేవను పొందేందుకు మీ 14 అంకెల NCRP అంగీకార ఐడిని సిద్ధంగా ఉంచండి)*

• **గమనిక:** ఎఫ్ఐఆర్ నమోదు అయిన తరువాత దర్యాప్తు యొక్క వాస్తవ స్థితి C-మిత్రకు తెలియదు. దర్యాప్తు స్థితి తెలుసుకోవడానికి సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి లేదా https://cybercrime.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

**ముఖ్యమైన భరోసా**

• మీ ఫిర్యాదు గోప్యంగా నిర్వహించబడుతుంది

• అవసరమైన చోట అదనపు సమాచారం కోరడం అనేది ఫిర్యాదులో సమాచార సమృద్ధిని నిర్ధారించడానికే గానీ, మీ కేసును ఆలస్యం చేయడం లేదా బలహీనపరచడం కోసం కాదు

• C-మిత్ర ద్వారా ఫిర్యాదు నమోదు చేయడం పోలీస్ స్టేషన్‌లో నేరుగా ఫిర్యాదు చేయడంతో సమానంగా చట్టబద్ధమైనదే

## 11 C-మిత్ర సేవను పొందడానికి NCRP ఫిర్యాదు అంగీకార ఐడి ఎందుకు తప్పనిసరి?

• సైబర్ నేరస్తులు దేశంలో ఎక్కడి నుంచైనా లేదా విదేశాల నుంచైనా పనిచేయగలరు. దీనిని దృష్టిలో ఉంచుకుని, భారత ప్రభుత్వం అన్ని సైబర్ నేర ఫిర్యాదుల వివరాలు ముందుగా **నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ (NCRP)** లో నమోదు చేయాలని ఆదేశించింది. ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ పోర్టల్ https://cybercrime.gov.in వెబ్‌సైట్ మరియు **1930 కాల్ సెంటర్** ద్వారా పనిచేస్తుంది.

• తెలిసిన నేరస్తులు, మ్యూల్ బ్యాంక్ ఖాతాదారులు మొదలైన వారి వివరాలకు ఒక కేంద్ర డేటాబేస్ ఉండేలా చేయడానికి, దేశవ్యాప్తంగా ఉన్న పోలీస్ శాఖలు **ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C)** నిర్వహిస్తున్న NCRP వ్యవస్థపై విస్తృతంగా ఆధారపడుతున్నాయి. ఈ వ్యవస్థ గురించి మరింత సమాచారం కోసం https://cybercrime.gov.in/Webform/FAQ.aspx ను సందర్శించవచ్చు.

• పై మార్గాల ద్వారా ఒకసారి ఫిర్యాదు నమోదు అయిన వెంటనే, సంబంధిత ఆర్థిక లావాదేవీలను గుర్తించే ప్రక్రియ తక్షణమే ప్రారంభమవుతుంది. దీనికి ప్రత్యేకంగా వెంటనే ఎఫ్ఐఆర్ లేదా పెట్టి కేసు నమోదు చేయాల్సిన అవసరం ఉండదు.

• అయితే, **ఆర్థిక సైబర్ నేరాల** విషయంలో, సైబర్ నేరస్తుల ఖాతాల్లో బ్లాక్ చేయబడిన మొత్తాన్ని రీఫండ్ చేయడానికి పోలీసులకు చట్టబద్ధ అధికారం కలగాలంటే ఎఫ్ఐఆర్ లేదా పెట్టి కేసు నమోదు చేయడం తప్పనిసరి.

• అందువల్ల, దేశవ్యాప్తంగా ఫిర్యాదు నమోదు విధానంలో ఏకరూపత ఉండేలా చేయడానికి, **C-మిత్ర సేవ కోసం NCRP అంగీకార ఐడి తప్పనిసరిగా అవసరం.**

## 12 నాకు వచ్చే కాల్ నిజంగా C-మిత్ర అధికారి నుంచే వచ్చిందని నేను ఎలా నిర్ధారించుకోవాలి?

---

• **C-మిత్ర నుండి వచ్చే కాల్** మొబైల్ నంబర్ నుండి కాకుండా **040-4189-3111** ల్యాండ్‌లైన్ నంబర్ నుంచే వస్తుంది.

• మీరు NCRPకి చేసిన ప్రాథమిక ఫిర్యాదు ఆధారంగా, మీ ఫిర్యాదుకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని కేవలం సి-మిత్ర అధికారికి మాత్రమే యాక్సెస్ ఉంటుంది.

• ప్రక్రియలో భాగంగా, **C-మిత్ర అధికారి మీ 14 అంకెల NCRP ఫిర్యాదు ఐడిలో చివరి 4 అంకెలను కాల్ సమయంలో మీకు తెలియజేస్తారు.**

• మీకు వచ్చే **వాట్సాప్ సందేశాలు లేదా పత్రాలు** కూడా **87126XXXXX సిరీస్ నంబర్** నుంచే వస్తాయి. ఈ నంబర్ హైదరాబాద్ సిటీ పోలీస్‌కు కేటాయించబడింది. అయినప్పటికీ, ఏవైనా సందేహాలు ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌ను సందర్శించి కాల్ నిజమైనదేనా అని నిర్ధారించుకోవచ్చు.

• **C-మిత్ర అధికారి ఎప్పటికీ OTP, డబ్బు లేదా ఇతర చెల్లింపులు కోరరు.**

• పై అంశాలను సమగ్రంగా పరిశీలించడం ద్వారా, మీకు కాల్ చేసిన వ్యక్తి నిజంగా C-మిత్ర అధికారేనా అనే విషయం నిర్ధారించుకోవచ్చు.

• అయినప్పటికీ, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే, సమీప పోలీస్ స్టేషన్‌ను సందర్శించి కాల్ యొక్క నిజత్వాన్ని తనిఖీ చేసుకోవచ్చు.

నివారణే ఉత్తమ చికిత్స.

**C-మిత్ర**

**వర్చువల్ పోలీస్ హెల్ప్‌డెస్క్**

**హైదరాబాద్ సిటీ పోలీస్**